క్లుప్తంగా

ప్రత్యేక పూజలు

చిన్నమండెం : మండలంలోని దేవగుడిపల్లె గ్రామం జల్లావాండ్లపల్లె గ్రామంలో వెలసిన శ్రీ మండెం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం కావడంతో మూలవిరాట్‌మూర్తిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. సమీప ప్రాంతాల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. వచ్చిన భక్తాదులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

ఘనంగా ఆంజనేయస్వామి ఉత్సవాలు

నందలూరు (రాజంపేట) : మండలంలోని కుంపిణీపురంలో వెలసిన ఆంజనేయస్వామి ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పండిత ఖేడా కృష్ణాచార్యుల ఆధ్వర్యంలో వాస్తుహోమం, భాగవత ప్రవచనాలు జరిగాయి. స్వామి వారి ఊరేగింపును నిర్వహించారు. తీర్థప్రసాదాలను అందచేశారు. అంతకుముందుగా భక్తుల సహకారంతో నూతనంగా నిర్మించిన భక్తుల కోసం కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు.

సైన్స్‌తో దేశాభివృద్ధి

నందలూరు (రాజంపేట) : సైన్స్‌తో దేశాభివృద్ధి జరుగుతుందని నాగిరెడ్డి పల్లి మాజీ సర్పంచ్, తిరుపతి ఎమ్మెల్యే సోదరుడు భూమన శివ శంకర్‌రెడ్డి అన్నారు. శనివారం నందలూరు రైల్వే కంప్యూటర్ హాలు లో స్వర్ణాంధ్ర మదర్ ల్యాండ్ విక్టరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వార్షికోత్సవం సందర్భంగా సైన్స్‌ఫేర్ పోటీలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సైన్స్ పట్ల విద్యార్థులకు మక్కువ పెంచేందుకు ఇలాంటి పోటీలు ఎంతో దోహద పడతాయన్నారు. అనంతరం మదర్ థెరిస్సా చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో నందలూరు సెయింట్ జోసఫ్ స్కూల్ కరస్పాండెంట్ కంభం జితేంద్ర, నందలూరు ఉర్దూ జడ్పీ హెచ్‌ఎస్ స్కూల్ ఇంగ్లీష్ టీచర్ ఎస్.రౌఫ్ బాష, నందలూరు జడ్పీహెచ్‌ఎస్ స్కౌట్ మాస్టర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా

రాయచోటి అర్బన్ : పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మున్సిపల్ పారిశుద్ధ్య, ఇంజినీరింగ్ సిబ్బందిని నియమించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాసులు, సురేష్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు ధర్నా చేపట్టారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపప్రధాన కార్యదర్శి బి.వి.రమణ, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి పుల్లయ్య, నేతలు బత్తల వెంకటరమణ, కేశవరావు, పి.వి.లక్ష్మి, హరిప్రసాద్, రెడ్డెయ్య, ఈశ్వరయ్య, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

కుష్టువ్యాధిపై అవగాహన అవసరం

రాయచోటి అర్బన్ : కుష్టువ్యాధి వ్యాప్తి, నివారణపై ప్రతి ఒక్కరికి అవగాహన తప్పని సరిగా ఉండాలని జిల్లా కుష్టు, ఎయిడ్స్, టీబీ వ్యాధుల నివారణాధికారి డాక్టర్ శైలజ అన్నారు. మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు నిర్వహించే కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమాల బ్యానర్లు, గోడపత్రికలను డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయంలో ఆమె శనివారం విడుదల చేశారు. జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ విష్ణువర్ధన్‌రెడ్డి, జిల్లా సర్వైలెన్స్ అధికారి రియాజ్, జిల్లా మలేరియా నివారణ అధికారి వేణుగోపాల్ మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా న్యూక్లియస్ టీం పారామెడికల్ ఆఫీసర్ సుబ్బరాయుడు, జిల్లా ఆరోగ్య విద్యాధికారి సత్యనారాయణ, డిప్యూటీ పారా మెడికల్ అధికారి శంభుప్రసాద్, అధికారులు సరళ, రాజగోపాల్, ప్రభాకర్, శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

పెనగలూరు: జగనన్న కాలనీలపై సిబ్బంది ప్రత్యేక దృష్టిపెట్టాలని రాష్ట్ర స్కిల్ డెవలప్మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో సెక్రటరీలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సచివాలయ సెక్రటరీలు, హౌసింగ్ అధికారులతో ఆయన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న కాలనీలలో ఎన్ని ఇళ్లు ప్రారంభించారు, ఇంకా ఎన్ని ప్రారంభించలేదనే అంశంపై ఇంజనీరింగ్ సిబ్బందితో ఆరా తీశారు. ఇళ్లు మంజూరైన ప్రతి ఒక్కరూ పనులు ప్రారంభించేలా అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు ఎంపీడీఓ వరప్రసాద్, ఈఓపీఆర్‌డీ సుధాకర్ రెడ్డిలు పలు అంశాలపై సిబ్బందికి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం

లక్కిరెడ్డిపల్లి: పశ్చిమ రాయలసీమ వైఎస్సార్‌సీపీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి శనివారం ప్రచారం చేశారు. లక్కిరెడ్డిపల్లి మండలంలో ఎంపీపీ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న మండల సర్వసభ్య సమావేశంలో సిబ్బంది, ప్రజా ప్రతినిధులను, గ్రాడ్యుయేట్లను కలిసి ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి ఆశీర్వదించాలని అభ్యర్థించారు.

భక్తిశ్రద్ధలతో రథసప్తమి పూజలు

రాయచోటి టౌన్ : రాయచోటి శ్రీ భద్రకాళీ సమేత శ్రీ వీర భద్రస్వామి ఆలయంలో రథసప్తమి పూజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం ఉదయం సూర్యుడికి ఎదురుగా ప్రత్యేకమైన పళ్లెంలో నూనె పోసి సూర్యుడి ప్రతిబింబాన్ని చూసి పూజలు నిర్వహించారు. ఈ పూజలు ఆలయ పోలం రెడ్డి విజయ, ఆలయ ఈవో డివి రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ దశరథరామిరెడ్డి, ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణయ్య స్వామి, వేదపండితులు రాచరాయ యోగి స్వామి, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పూజలలో స్థానిక భక్తులతో పాటు కన్నడ భక్తులు కూడా పాల్గొన్నారు.

రైల్వేకోడూరు రూరల్ : రైల్వేకోడూరు మండల వ్యాప్తంగా శనివారం రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెడ్డివారిపల్లె రోడ్డులో ఉన్న శ్రీ లక్ష్మీనృసింహ స్వామి దేవాలయంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పంద్రా నరసింహులు ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు గోవర్ధన్ రామ్ సాయి రథసప్తమి సందర్భంగా స్వామివారి మూలవిరాట్‌లను ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలను చేశారు. భక్తులకు దర్శనం అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం స్వామి వారి ఉత్సవ విగ్రహాలను పుర వీధుల్లో ఊరేగింపు చేశారు. కోలాట ప్రదర్శన భక్తులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

సిద్దవటం : మండలంలోని మాధవరం-1 గ్రామంలో శనివారం రథసప్తమి పండుగను పురస్కరించుకొని శ్రీ భద్రావతి భావనారాయణ స్వామి ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ మూర్తులను అలంకరించి రథంపై స్వామివారిని ఉంచి యువకులు గ్రామంలో ఊరేగింపు నిర్వహించారు. స్వామివారి రథం నివాస గృహాల గుమ్మం వద్దకు రాగానే మహిళలు స్వామి వారికి కాయ, కర్పూరాలను సమర్పించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ వారు, యువకులు పాల్గొన్నారు.



రైల్వేకోడూరు రూరల్: రథసప్తమి సందర్భంగా పుర వీధులలో విగ్రహాల ఊరేగింపు



మాధవరం-1 గ్రామంలో ఉత్సవ మూర్తులను ఊరేగింపు చేస్తున్న దృశ్యం



భక్తిశ్రద్ధలతో రథసప్తమి సందర్భంగా సూర్యనమస్కారాలు చేస్తున్న ఆలయ అర్చకులు, పాలక మండలి సభ్యులు

ఘనంగా తిరుమల మహా పాదయాత్ర

రాజంపేట రూరల్ : తిరుమల పాదయాత్రను రాజంపేట వాల్మీకుల సంఘం నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బోయపాళెం వద్ద నుంచి శనివారం ఉదయం వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లబోతుల ఈశ్వరయ్య ఆధ్వర్యంలో 15వ మహా పాదయాత్ర ప్రారంభమైంది.

ముఖ్య అతిథిగా పాల్గొన్న జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి ముందుగా బోయపాళెంలోని శ్రీకోదండరామస్వామి ఆలయంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డితో పాటు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన శ్రీవాల్మీకి చిత్ర పటానికి పూల మాల వేసి, పూజలు చేశారు. తదనంతరం ప్రత్యేక వాహనంలో కొలువు దీర్చిన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామికి వాల్మీకులతో కలిసి పూజలు చేసి పాదయాత్రను జడ్పీ చైర్మన్ ఆకేపాటి, మున్సిపల్ చైర్మన్ పోలాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల కన్వీనర్లు గోవిందు బాలకృష్ణ, దండు గోపి, దాసరి పెంచలయ్య, ఎం శ్రీనివాసులగౌడ్, ఎం శ్రీనివాసయాదవ్, వాల్మీక సంఘం నాయకులు మండ్ల శంకరయ్య, ఎస్ మణి, ఎస్ నరసింహా, ఎస్ నాగరాజ, ఎం శ్రీహరి, ఎం ధర్మయ్య, ఎం ఆదినారాయణ, కొదండ, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక వాహనంపై కొలువుదీరిన శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వరస్వామి



పాదయాత్ర వద్ద పూజలు చేసిన అనంతరం వాల్మీకులతో ఆకేపాటి

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

రైల్వేకోడూరు రూరల్ : విద్యార్థులందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని రైల్వేకోడూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు జడ్జి అంజనీ ప్రియదర్శిని తెలిపారు. మండల లీగల్ సెల్ కమిటీ ఆధ్వర్యంలో రైల్వేకోడూరు మండలంలోని కే బుడుగుంటపల్లెలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆమె మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యంతో చదువుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. బాల్య వివాహాలు చేసుకోకుండా బాగా చదువుకుని వారి జీవితాన్ని వారే ఆదర్శంగా తీర్చిదిద్దుకోవాలన్నారు. వాహన చట్టం గురించి తెలుసుకుని, వాహనాలు నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. అనంతరం గత ఏడాది మంచి మార్కులతో ఉత్తీర్ణులైన వారికి దాతల సహాయంతో నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్రామ రాజు, న్యాయవాదులు శంకరయ్య, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జడ్జి అంజనీ ప్రియదర్శిని

రాయచోటిలో జోరుగా ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం

రాయచోటి అర్బన్ : వైఎస్‌ఆర్‌సీపీ మద్దతుతో పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలవనున్న వెన్నపూస రవీంద్రా రెడ్డి శనివారం రాయచోటి పట్టణంలో ప్రచారం చేశారు. పట్టణంలోని మున్సిపల్, ఎంపీడీఓ కార్యాలయంలో ఆయన కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలను స్వయంగా కలుసుకుని ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి తనను గెలిపించాలంటూ కోరారు. రెవెన్యూ కార్యాలయం, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, సమావేశ మందిరాలు, ప్రైవేటు కార్యాలయాల వద్ద పర్యటిస్తూ ఉద్యోగులను, సిబ్బందిని, విద్యా సంస్థల చైర్మన్‌ను, గ్రాడ్యుయేట్లను కలుసుకుంటూ ఓటును అభ్యర్థిస్తూ ముందుకు సాగారు. తనతరపున ప్రచారం చేస్తూ ఓట్లువేయించి గెలిపించాలంటూ వైఎస్‌ఆర్‌సీపీ ప్రజాప్రతినిధులను అభ్యర్థించారు. ఆయన వెంట వీఆర్ విద్యాసంస్థల అధినేత వి.ఆర్.రెడ్డి, మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లు చిల్లీస్ ఫయాజ్‌బాష, ఫయాజుర్ రహిమాన్, వైఎస్‌ఆర్‌సీపీ నేత జానం రవీంద్రయాదవ్, పలు ఉద్యోగ సంఘాల నేతలు, ప్రతి నిధులు, వైఎస్‌ఆర్‌సీపీ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మున్సిపల్ కౌన్సిలర్లతో తన గెలుపునకు కృషి చేయాలంటూ కోరుతున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

బీజేపీని ధీటుగా ఎదుర్కొందాం

రాయచోటి అర్బన్ : కేంద్రంలో అంబానీ, ఆదానీల కనుసన్నల్లో నడుస్తున్న డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కార్మికులు,రైతులు, వ్యవసాయ కార్మికులు అనే ట్రిబుల్ ఇంజన్‌తో ధీటుగా ఎదుర్కొందామని ఏపీ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకరరెడ్డి, పిలుపునిచ్చారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయూలు ఉమ్మడి గా నిర్వహించిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఏప్రిల్ 5న ఢిల్లీలో కార్మిక, కర్షక సంఘర్ష్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలంటూ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్ చంద్రశేఖర్, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు జయరామయ్య, రైతుసంఘం అధ్యక్షుడు రామచంద్ర, సీఐటీయూ నేతలు రామాంజులు, నాగబసిరెడ్డి, మణి, రాజేశ్వరి, రెడ్డెప్ప, రవికుమార్, మెహరున్నీసా, ఫయాజ్, లక్ష్మిదేవి, నాగరాజమ్మతో పాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకరరెడ్డి

ఆర్థిక సహాయం

రాయచోటి అర్బన్ : రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబానికి శనివారం లయన్స్‌క్లబ్ సభ్యులు రూ.10 వేలు ఆర్థిక సహాయంగా అందచేశారు. పట్టణంలోని మాసాపేటకు చెందిన ఖదీర్ కొద్దిరోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఒక కాలును కోల్పోయాడు. కుటుంబ పోషణ భారం కావడంతో లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి టౌన్ అధ్యక్షుడు మహమ్మద్ దృష్టికి తీసుకెళ్ళి సహాయం చేయాలంటూ కోరాడు. స్పందించిన మహమ్మద్ క్లబ్‌సభ్యుడు నిర్మల్‌కుమార్ ఆర్థిక సౌజన్యంతో రూ.10 వేలను బాధితుడు ఖదీర్ కుటుంబీకులకు శనివారం మధ్యాహ్నం అందచేశారు. ప్రతినెలా కొంతమేర నిత్యావసర వస్తువులు అందచేస్తామంటూ కుటుంబీకులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో క్లబ్ ఉపాధ్యక్షుడు హరీష్ చంద్ర, నందిని ట్రావెల్స్ వినోద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఖదీర్‌కు ఆర్థిక సహాయం అందిస్తున్న లయన్స్‌క్లబ్ సభ్యులు

లేగదూడకు అంత్యక్రియలు

రాజంపేట రూరల్ : అనుబంధాలు మరచి పోతున్న నేటి పరిస్థితులలో వైరస్ సోకి మరిణించిన 40రోజుల లేగదూడకు శాస్త్రోకంగా పూజలు చేసి ఖననం చేసిన వైనం పలువురి హృదయాలను కదిలించింది. పట్టణంలోని గడ్డివీధిలో తిరుగాడుతూ ఒక లేగ దూడ శనివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న గోసేవకులు జగదీశ్వర చికెన్ సెంటర్ నిర్వాహకులు పోతుగుంట నాగేశ్వరనాయుడు సహకారంతో లేగ దూడకు పూజలు చేసి అంత్యక్రియలు చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ శంకర్, గోసేవకులు చెరుకుపల్లి చంద్రమౌళి, ఆకూరి శివశంకర్, పిడుగు శ్రీను, ముక్కటి బాలాజీ, చెరుకుపల్లి స్వాతి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



లేగదూడకు శాస్త్రోకంగా పూజలు చేస్తున్న గోసేవకులు

అఖిలేష్ రెడ్డి సేవలు మరువలేనివి

సంబేపల్లె : ఇటీవల మృతి చెందిన అఖిలేష్ సేవలు మరువలేనివని మాజీ డీసీఎంఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో గురిగింజకుంట పంచాయితీ కార్యదర్శి అఖిలేష్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో నిక్కచ్చిగా వుంటూ ప్రజల మన్ననలను పొందాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ, వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్రకార్యదర్శి చిదంబర్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయకుమార్ రెడ్డి, ఎంపీడీఓ నరసింహులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

సంబేపల్లె : పౌష్టికాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉండవచ్చని సీడీపీఓ శశికళ అన్నారు. శనివారం మండల పరిధిలోని దేవపట్ల, శెట్టిపల్లె సెక్టారు పరిధిలోని కట్టుగుత్తపల్లె, గుదియవాండ్లపల్లె, పెద్దబిడికి తదితర అంగన్వాడీ కేంద్రాలను తనిఖీ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పిల్లలకు మెనూ ప్రకారం ఆహారం అందుతుందా లేదా అని ఆరాతీశారు. పిల్లల బరువు, ఎత్తు తప్పక నమోదు చేయాలన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు విద్యార్థి ఎంపిక

ఓబులవారిపల్లె: రాష్ట్రస్థాయిలో నిర్వహించే సైన్స్ ఫెయిర్ ప్రదర్శనకు మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎం. సుచరిత ఎంపికైనట్లు శనివారం ప్రధానోపాధ్యాయులు టీవీ రమణయ్య తెలిపారు. జిల్లా స్థాయిలో రాయచోటిలో నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనలో మొబైల్ ఫోన్‌లో యాప్ ద్వారా ఎక్కడి నుంచి అయినా ట్రిట్ లైట్‌లను ఆన్ ఆఫ్ చేసే ప్రక్రియపై ప్రదర్శనను నిర్వహించడం జరిగిందని తెలిపారు. దీంతో రాష్ట్రస్థాయిలో నిర్వహించే సైన్స్ ఫెయిర్‌కు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు రామలింగ రాజు తెలిపారు. ఈ మేరకు డీఈఓ వై రాఘవరెడ్డి, సైన్స్ నిర్వహణ అధికారి ఓబుల్‌రెడ్డి అర్హత పత్రాన్ని సుచరితకు అందజేశారు. విద్యార్థినీ సుచరిత రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపిక కావడంపట్ల పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామలింగరాజు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ

సంబేపల్లె : సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాయచోటి శాసనసభ్యుడు జి. శ్రీకాంత్‌రెడ్డి కృషి వల్ల అభివృద్ధి శరవేగంగా జరుగుతోందన్నారు. సంక్షేమ పథకాలు అర్హులకు అందించడంలో అధికారుల పాత్ర విశిష్టమైనదన్నారు. అనంతరం సమావేశంలో చర్చించి, తీర్మానించిన అంశాలను ఆయా శాఖల ఉన్నతాధికారులకు నివేదించి పరిష్కారం లభించేలా చూస్తామన్నారు. రెవెన్యూ పరిధిలోని అసైన్మెంట్ భూములకు దరఖాస్తులను ఆయా గ్రామాల సర్పంచ్‌లు పరిశీలించి ఆమోదం తెలపాలని ఉప తహసీల్దార్ లక్ష్మీప్రసన్న కోరారు. మనబడి నాడు-నేడు రెండవ విడత 40 పాఠశాలలకు గాను 17 అంగన్వాడీ , 23 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సంబంధించి రూ. కోటి 76 లక్షలు ఖర్చు చేసినట్లు తెలిపారు. మండల వ్యాప్తంగా 17 జగనన్న లే అవుట్‌లకు సంబంధించి 1490 పక్కా గృహాలు మంజూరుకాగా ఇందులో 354 ఇండ్లు పూర్తికాగా, స్లాబ్‌దశలో 102, గోడలు నిర్మాణం జరిగినవి, పునాది స్థాయిలో 336, పునాదులకోసం గుంతలు తీసిన స్థాయిలో 536 ఉన్నాయని గృహనిర్మాణ సిబ్బంది తెలిపారు. ఏపీఓ నరసింహారెడ్డి మాట్లాడారు. ఆయాశాఖల ప్రగతి నివేదికలను అధికారులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయకుమార్‌రెడ్డి, స్పెషల్ ఆఫీసర్ సావిత్రి, ఎంపీడీఓ నరసింహులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



మండల సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ నాగశ్రీలక్ష్మీ

చిరు ధాన్యాలతో ఆరోగ్యం

రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి

పెనగలూరు : చిరు ధాన్యాలతో కూడిన ఆహారం తీసుకోవడం ద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొండూరులో రైతులకు చిరు ధాన్యాలపై అవగాహన కార్యక్రమాన్ని హార్టికల్చర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా అజయ్ రెడ్డి, వ్యవసాయ సలహా మండలి జిల్లా చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డిలు హాజరయ్యారు. అజయ్ రెడ్డి మాట్లాడుతూ పూర్వకాలంలో సొద్ద సంగటి, రాగి సంగటి తినేవారని, అప్పుడు ఆరోగ్యంగా ఉండేవారన్నారు. తరువాత వరి భోజనం తినగా ప్రజలకు బీపీ, షుగర్ ఇతర వ్యాధులు అధికం కావడంతో మరలా చిరుధాన్యాల వాడకంపై ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. చిరుధాన్యాలు సాగు చేసే రైతులకు ప్రభుత్వం చేయూతనిస్తుందని వారు తెలిపారు. అంతకు ముందు వ్యవసాయ సలహా మండలి జిల్లా అధ్యక్షులు సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ చిరుధాన్యాల పంటలైన జొన్న, సజ్జ, రాగి, కొర్ర, వరిగ, సామ, అరిక, ఊదలు, ఆండు కొర్రలు అనే 9 రకాల చిరు ధాన్యాలు తినడం వలన మనిషి ఆరోగ్యవంతంగా ఉంటాడని వారు తెలిపారు. అనంతరం వ్యవసాయశాఖ ఏడీఏ కవిత, ఏఓ పవన్ కుమార్, జిల్లా వనరుల కేంద్రం ఏఓ మల్లిక, సుజిత తదితరులు ఈ చిరు ధాన్యాలపై రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు సౌందర్య, కొండూరు సర్పంచ్ రామాంజమ్మ, హార్టికల్చర్ సిబ్బంది హర్ష, సాయి కుమార్, శివరాణి, గాయిత్రి, మానస, భవానీ, తేజశ్రీ, మల్లేష్, కృష్ణవంశీలతో పాటు రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అజయ్ రెడ్డి

మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలి

మండల సమావేశంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

లక్కిరెడ్డిపల్లి : ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి చొరవతో మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి కృషి చేస్తానని లక్కిరెడ్డిపల్లి ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జడ్పీటీసీ అంబాబత్తిన లక్ష్మీదేవిలు తెలిపారు. శనివారం ఎంపీడీఓ సభా భవనంలో జరిగిన మండల సమావేశంలో వారు శాఖల వారీగా అధికారులతో రివ్యూ చేశారు. ప్రతి ఒక్కరూ సాగుచేసిన పంటలకు ఈ-క్రాప్ చేయించుకుంటే పంట నష్టపరిహారం అందుతుందని వ్యవసాయ అధికారి నాయక్ తెలిపారు.

- లక్కిరెడ్డిపల్లి మండలానికి 376 మందికి అసైన్మెంట్ కమిటీ ద్వారా పట్టాలు పంపిణీ చేయడానికి సిద్ధం చేశామని ఎంఆర్‌ఐ సమ్మత్ ఖాన్ తెలియజేశారు. కరోనా బూస్టర్ డోస్ తప్పక వేసుకోవాలని కోనంపేట పీహెచ్‌సీ వైద్యాధికారి సిద్ధయ్య అన్నారు. దూడల పరిరక్షణపై పాడి రైతులు శ్రద్ధ చూపాలని కోనంపేట వెటర్నరీ వైద్యాధికారి మాధవరెడ్డి తెలిపారు. జగనన్న పాల వెల్లువ ద్వారా మహిళలు పాడి సంఘాలను ఏర్పరచుకొని అమూల్ పాల డెయిరీకి పాలను సరఫరా చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తోందని అన్నారు.
- జేజేఎం ద్వారా జగనన్న కాలనీలకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం బోర్లు వేయడం జరుగుతోందని ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ కిషోర్ తెలిపారు.
- ఐసీడీఎస్ సూపర్ వైజర్ తులసమ్మ మాట్లాడుతూ నాడు-నేడు ద్వారా అంగన్ వాడీ కేంద్రాలలో ఆంగ్ల మాధ్యమాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రీ స్కూల్‌ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు.
- ఎక్సైజ్ సీఐ వినిలత మాట్లాడుతూ సారా రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు పరివర్తన కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతోందన్నారు.
- ట్రాన్స్‌కో ఏఈ కృష్ణయ్య మాట్లాడుతూ జగనన్న కాలనీలలో పక్కా గృహాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సర్వీసులను ఇస్తుందని అన్నారు. గ్రామాలలో వీధి దీపాలకు మరమ్మతులు చేయాలని సర్పంచ్‌లు కోరగా లైన్‌మెన్‌ల ద్వారా చేయిస్తామని అన్నారు.
- ఉద్యానశాఖ అధికారిణి నాగముని మాట్లాడుతూ మామిడి తోటలలో ప్యాక్ హౌస్‌లు కావాలనుకునే వారు దరఖాస్తులు ఇవ్వాలన్నారు. ఏపీఎం నిరంజన్ మాట్లాడారు.
- అర్హులైన వారికి పక్కా గృహాలు మంజూరు చేస్తామని ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తెలియజేశారు.
- ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకట్రామిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు నరసింహారెడ్డి, నాగలక్ష్మీ, కో-ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఎంపీటీసీ సభ్యులు కోదండ శ్రీలత, రామసుబ్బమ్మ, లక్ష్మీనారాయణ, మోటుపల్లి రాధ, దస్తగిరి, సర్పంచ్‌లు రమణయ్య, వెంకట నారాయణరెడ్డి, సిద్దక నాగిరెడ్డి, జనార్ధన్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజారెడ్డి, పీఆర్ ఏఈ సుబ్రమణ్యం, హౌసింగ్ ఏఈ జనార్ధన్, పంచాయతీ కార్యదర్శులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి

సారా ఊట ధ్వంసం

ములకలచెరువు : ములకలచెరువు సర్కిల్ పరిధిలోని పెద్దమండ్యం మండలం దేవలం తండా పరిసర ప్రాంతంలో సారా ఊట ధ్వంసం చేసినట్లు ఎస్ఈబీ సీఐ మల్లిక శనివారం తెలిపారు. నాటు సారా తయారు చేస్తున్నట్లు సమాచారం అందడంతో తమ సిబ్బంది దాడులు నిర్వహించి సుమారుగా 300 లీటర్ల సారా ఊటను ధ్వంసం చేసినట్లు ఆమె చెప్పారు.



సారా ఊట ధ్వంసం చేస్తున్న ఎస్ఈబీ సిబ్బంది